తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిసమాప్తం





తిరుమల, ఆగస్ట్7 ప్రభాతవార్తప్రతినిధి: గోవిందునికి ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా జరిగే సేవలు,నిత్యకైంకర్యాల్లో తెలిసీ తెలియక జరిగిన దోషాలు నివృత్తికోసం జరిపించే పవిత్రోత్సవాలు గురువారం సాయంత్రం పూర్ణాహుతితో పరిసమాప్తమయ్యాయి. మూడురోజులు పాటు సంపంగిప్రాకారంలోని యాగశాలలో ఆలయ అర్చకులు ప్రత్యేక హోమాలు వైదిక కార్యక్రమాల నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరులతో మలయప్ప స్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయ్యంగారు, చిన్నజీయ్యంగారు, టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం , ఆలయ పేష్కార్ రామకృష్ణ, విజిలెన్స్ వింగ్ విఎస్ఓ ఎస్వీవి వెంకటరావ్,కుమార్, విఎస్ఓ అల్లం సురేంద్ర, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్,భక్తులు పాల్గొన్నారు.

### స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు

# పక్కా ఏర్పాట్లు

### - కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: స్వాతంత్య్ర దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం స్వాతంత్య్ర దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సిటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదే విధంగా స్వాతంత్య్ర సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ కార్యక్రమం రోజున వారికి అందించే ప్రశంసపత్రాల విషయంలో గందరగోళంను నిరోధించడానికి ముందుగానే వారు సిద్ధంగా వుండేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ళ ప్రదర్శన వుండాలన్నారు. అలాగే జిల్లా సాధించిన ప్రగతిని వివరించేలా కూడా స్టాల్ ఏర్పాటు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిని సూచించారు. దేశభక్తిని చాటేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి ధరణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతికి ధీటైన నాయకుడెవరు!?

### పార్టీని నడిపే సత్తా వున్న లీడర్ కోసం వెదుకులాట!



ప్రభాతవార్త-తిరుపతి: కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడాలనే బలమైన సంకల్పంతో అధికారం చేజిక్కించుకున్న తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఇప్పుడు తిరుపతిలో పార్టీని సమర్థంగా నడిపించే నాయకుడు కోసం వెదుకులాట మొదలుపెట్టింది. పార్టీలో మూడు నాలుగుదశాబ్దాలుగా పనిచేస్తున్న నేతలకు ఉండాల్సింది అనుభవం ప్రధానం కాదని...అటు కార్యకర్తలకు ఇటు ప్రజలకు వెన్నంటి నిలబడి మరీ అధికార యంత్రాంగాన్ని సమన్వయంగా పనిచేయించే ధీటైన నాయకత్వలక్షణాలున్న నేత అవసరమనేది ఇప్పుడు గుర్తించిన అంశం. ఈ లక్షణాలున్న నేత ఎవరనే అధిష్టానం దృష్టి సారించింది. ఇందుకు పార్టీకి కీలకమైన ,కష్టకాలంలోనూ వెన్నంటి నిలబడేకార్యకర్తల నుండి ఐవిఆర్ఎస్ విధానంలో అభిప్రాయం తీసుకునేందుకు సమాయత్తమవుతున్నట్లు పలువురు సీనియర్ల సమాచారం. దీనికి అనుగుణంగా రానున్న రెండు వారాల్లో పార్టీలో పూర్తిస్థాయిలో మార్పులు జరగనున్నాయనేది తెలుస్తోంది. రాష్ట్రంలో టిడిపి కూటమి పార్టీ అధికారం చేపట్టి 15నెలలు కాలం గడుస్తుండటంతో ఇప్పుడు పార్టీని బలోపేతం చేసుకునే దిశగా అడుగులేయాలని సిఎం చంద్రబాబునాయుడు, యువతనేత,రాష్ట్రమంత్రి నారాలోకేశ్ ఆలోచన. మొదటగా తమ సొంత జిల్లానుండే ఈ ప్రక్షాళన చేపట్టి పార్టీని అన్ని విధాలా బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారనేది తెలుస్తోంది. ఇందులో భాగంగా గతంలో చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరించిన పులివర్తినానికి చంద్రగిరి టిక్కెట్ ఇవ్వడంతో ఆయన ఎంఎల్ఎగా కొనసాగుతున్నారు. ఆస్థానంలో తిరుచానూరుకు చెందిన రెడ్డివర్గం సిఆర్ రాజన్‌కు అధిష్టానం బాధ్యతలు అప్పగించింది. ఆయన చిత్తూర ుజిల్లాలోని నియోజకవర్గాల్లో పార్టీని సమన్వయం చేసుకుని పనిచేయాలి. అయితే కొంతవరకు పార్టీనేతలతో ఇమడలేకపోతూన్నారనేది అంతర్గతంగా కార్యకర్తల్లో వాదన. ఇక తిరుపతి జిల్లాలో అధ్యక్షుడుగా కొనసాగుతున్న బిసి వర్గానికి చెందిన నరసింహ యాదవ్‌కు రాష్ట్ర యాదవసంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఆయన రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఆ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేయడమేగాక బిసి ఓట్లను పటిష్టంగా పార్టీకి వినియోగించుకోవాల్సి ఉంది. ఇప్పుడు తిరుపతి జిల్లా అధ్యక్షపదవికి పార్టీలో కొందరు నేతలు పోటీపడుతున్నా సమర్థనాయకత్వం లేదనేది కార్యకర్తలే బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేగాక ఈ విషయంగా ఇప్పటికే యువనేత లోకేశ్‌వరకు సమాచారం వెళ్ళింది. ఇక నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగుణమ్మకు పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవిని కట్టబెట్టారు. ఆమె కొంతవరకు పార్టీని నడిపించినా కొంత లోపాలున్నాయని అధిష్టానంకు అందిన ఫిర్యాదులు.తిరుపతిలో పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు ఎవరూ కూడా ధైర్యంగా నిలబడి ఏ పనిచేయలేని వారేననేది వాదనలు. ఇందుకు నిదర్శనంగా ఐదురోజుల క్రిందట మాజీ సిఎం ,వైసిపి అధినేత వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబునాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విమర్శలు చేశారు. ఆ విమర్శలకు బలంగా కౌంటర్‌ఇచ్చే నేతలు తిరుపతిలో లేకపోయారు. తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి సిఎం పై జగన్ అనుచిత వ్యాఖ్యలకు బలమైన కౌంటర్ ఇవ్వడంతో ఆయన ఒక్కరే ఉన్నారా అనేలా తయారైంది. కనీసం అధినేతపై.సిఎంపై ఆరోపణలు, విమర్శలు చేసినా ధీటుగా తిప్పికొట్టే కౌంటర్ ఇచ్చే నాయకులు తిరుపతిలో టిడిపిలో ధైర్యంచేయకపోవడం అనుమానమే. ఇప్పటికే తుడ ఛైర్మన్ హోదాలో దివాకర్‌రెడ్డి పూర్తిస్థాయిలో సేవా కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడేలా తుడ అభివృద్ధి పనులు చేపట్టేదిశగా కార్యాచరణ మొదలుపెట్టేయడం సిఎంకు, యువనేత వరకు సమాచారం వెళ్ళింది. ఈ నేపథ్యంలో తిరుపతి పార్టీ పగ్గాలు దివాకర్‌లాంటి నేతకు ఇవ్వడమే మంచిదనే సంకేతాలు అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలుగు తమ్ముళ్ళ కుమ్ములాట ...





నాయుడుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త; సూళ్ళూరుపేట నియోజకవర్గములోని తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షుడు ఎంపిక విషయంలో గురువారం తెలుగుతమ్ముళ్ళు కుమ్ములాట పడ్డారు.నాయుడుపేట శ్రీనివాస పంక్షన్‌హాల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నాయుడుపేట,పెళ్ళకూరు,ఓజిలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎంపిక నిర్వహించారు.ఈసమావేశానికి పరిశీలకుడుగా జెడ్ శివప్రసాద్ పాల్గొన్నారు.ఓజిలి మండలపార్టీ అధ్యక్షుడు ఎంపిక విషయంలో పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పించకుండ వైసిపి నుండి టిడిపిలోనికి కొత్తగా వచ్చిన వారికి గుర్తింపు ఇవ్వడంపై తెలుగుతమ్ముళ్ళు మండిపడ్డారు.ఇరువురు మద్య వాదోపవాదనలు చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా తెలుగుతమ్ముళ్ళు కుమ్ములాడారు.దీంతో సమావేశంలో గందరగోళ వాతావరణం నెలకొంది.పక్కనే ఉన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,పరిశీలకుడు శివప్రసాద్ జోక్యంచేసుకొని ఇరువురిని సర్దుబాటు చేయడంతో అక్కడ ఉన్న నాయకులు ఊపిరిపీల్చుకున్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్నక్యాంటీన్లు

### మల్లానూరులో 66లక్షలతో నూతన క్యాంటీన్‌కు భూమిపూజ !!



కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త పేదల ఆకలి తీర్చేందుకే సిఎం చంద్రబాబు నాయుడు అన్నక్యాంటీన్లను మరలా ప్రారంభించారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం మల్లానూరులో 66 లక్షలతో నూతనంగా నిర్మించే అన్న క్యాంటీన్ భవనానికి ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పార్టీ కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌లు భూమిపూజచేశారు. వారు మా ట్లాడుతూ అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఇచ్చిన మాట మేరకు కుప్పంలోని నాలుగు మండలాల్లో కూడా అన్న క్యాంటీన్లకు ప్రభుత్వం టెండర్లు పిలిచిందన్నారు. త్వరలోనే రామకుప్పం, శాంతిపురం మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కేవలం 5రూ.లకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నటు తెలిపారు. డిసెంబర్ నాటికల్లా మల్లానూరులో అన్నకా ్యంటీన్ ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, నేతలు సంజీవి, విభూషణ్, మోహన్, చలపతి,శివకుమార్, సంతోష్, వసంతమ్మ,

# మహిళామణుల సామాజిక ఆర్థిక పరిస్థితుల అధ్యయనం

### పిడీల సుడిగాలి పర్యటన



గ్రామాల్లో పర్యటిస్తున్న పిడీలు అధికారులు

చౌడేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త మహిళా మణుల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసేందుకు చిత్తూరు జిల్లాకు వచ్చినట్లు విజయనగరం డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్ అన్నారు. ప్రాజెక్టు పరిధిలో అమలులో వున్న పలు కార్యక్రమాలపై విజయనగరం, చిత్తూరు పిడీలు శ్రీనివాస్, శ్రీదేవిలు మండలంలో సుడిగాలి పర్యటన చేసారు. చారాలలో వీరప్పాచారి ఆధ్వర్యంలో తయారు చేయబడుతున్న పంచలోహ విగ్రహాలు, దిగువపల్లి పంచాయతీ షికారిపాళెంలో మహిళలు ప్లాస్టిక్‌తో అల్లుతున్న పూలు, గృహోపకరాలు, 29ఎ.చింతపంచాయతీ ఖాన్‌సాబ్‌మిట్టలో బిస్కట్ల తయారీవంటి చిన్నతరహా పరిశ్రమలను పర్యవేక్షించారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్న ధ్యేయంతో పనిచేస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా స్వయంసహాయక మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న తయారీ కేంద్రాలు సంతృప్తిదాయకంగా వుందన్నారు. వారు చేస్తున్న పనుల్లో మెలుకులవలు పాటిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఆర్థికంగా మరింత ఎదుగుదలకు సహాయ సహకారాలం దిస్తామన్నారు. చిత్తూరు జిల్లాతోపాటు పుట్టపర్తి అనంతపురం జిల్లాలోనూ పర్యటించి నివేదికను ప్రభుత్వానికి అందిస్తున్నట్లు వివరించారు. స్థానిక మృత్యుంజయేశ్వరస్వామిని దర్శించుకొన్నారు. వెలుగు ఎపిఎం సుబ్రమణ్యం, సిసిలు సుగుణ, నాగరత్న, రమేష్, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడిపై మాట్లాడే నైతిక అర్హత కరుణాకర్‌రెడ్డికి లేదు

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి విద్య ఆగస్టు 7 ప్రభాత వార్త టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుపై అసత్య ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో బిఆర్ నాయుడు,టిటిడి ఉన్నతాధికారులు తిరుమల పవిత్రతను పునరిద్ధించారని ఆయన చెప్పారు.గురువారం తన నివాసంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రత మంటకలిసిందని విమర్శించారు.టిటిడి ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి ఉన్న కాలంలో కల్తీ నెయ్యి కుంభకోణం చోటు చేసుకుందని ఆయన ఆరోపించారు. కల్తీ నెయ్యి కేసు విచారణ కొనసాగుతోందని ఈ కేసులో కరుణాకర్ రెడ్డి జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు.సామాన్య భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం మరింతగా కల్పించేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగం, మూడో క్యూ కాంప్లెక్స్ ప్రతిపాదనలను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు చేస్తే దానికే ఉలిక్కిపడి కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర సర్వీసుల నుంచి తన బినామి ధర్మారెడ్డిని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి నియమించి శ్రీవారి టికెట్స్ అమ్ముకోవడం నుంచి కల్తీ నెయ్యి వరకు కమీషన్లు పంచుకున్నది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. పదిహేను నెలల కాలంలో తిరుమల,తిరుపతి ప్రశాంతతను పునరుద్ధరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కిందన్నారు.లడ్డూ ప్రసాదాలు తినేపరిస్థితి గత ప్రభుత్వ హయాంలో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టి నాణ్యమైన లడ్డూ, అన్నప్రసాదాలు భక్తులకు అందిస్తున్నారని ఆయన చెప్పారు.దేవుడంటే నల్లరాయి అన్న కరుణాకర్ రెడ్డి ముమ్మాటికి నాస్తికుడేనని ఆయన పునరుద్ఘాటించారు. మీడియాను అడ్డం పెట్టుకుని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుపైనా, ప్రభుత్వంపైనా నిందలు మోపడం ఆపాలని కరుణాకర్ రెడ్డికి ఆయన హితవు పలికారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి పాల్గొన్నారు.

# వైసిపినేత అభినయ్ అనుచరుల అరాచకాలు

### హోంమంత్రి ఆగ్రహం

### -ప్రధాన నిందితులను అరెస్ట్‌చేశామన్న తిరుపతి పోలీసులు

తిరుపతి కార్పొరేషన్, ఆగస్ట్ 7ప్రభాతవార్త రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా తిరుపతిలో వైసిపి నేతల అనుచరుల ఆగడాలకు హద్దులేకుండా పోయింది. తిరుపతిలో జనం వైసిపి నాయకులకు దాసోహం అనకపోతే ఎంతకైనా తెగిస్తారనే ఘటనకు పోలీసులు ఆశ్చర్యంచెందారు. గిరిజన యువకుడ్ని కిడ్నాప్‌చేసి ఆ పై దారుణంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై హోంమంత్రి అనిత తీవ్రంగా ఆగ్రహం చెందారు. ఆమె ఆదేశాలతో స్పందించిన తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తిరుపతి ఈస్టు డిఎస్పీ భక్తవత్సలం, ఈస్టు సిఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో ఈ ఘటనపై చర్యలు తీసుకున్నారు. తిరుపతి డిఎస్పీ కథనవ మేరకు తిరుపతి వైసిపి సోషల్‌వీడియా అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, అతని స్నేహితులు జగ్గారెడ్డి అనే జగదీశ్, దినేశ్‌లు అనుచరులు, అనిల్‌రెడ్డి భూమన కరుణాకర్‌రెడ్డి కారుడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అనిల్‌రెడ్డి తిరుపతిలో ఎస్‌విపి బైక్‌రైడర్స్ రెంటల్స్‌ను నిర్వహిస్తున్నాడు. పవన్ అనే గిరిజన యువకుడు బైక్‌ను రెంట్‌కు తీసుకెళ్ళాడు. కొంతకాలంగా అద్దెచెల్లించక.బైక్‌తిరిగి ఇవ్వకుండా తప్పించుకుతిరుగుతున్నాడు. ఈ క్రమంలోనే పవన్ కోసం గాలిస్తున్న అనిల్‌కు రైల్వేస్టేషన్ వద్ద కనిపించాడు. దీంతో అనిల్ అతని స్నేహితులతో కలసి పవన్‌ను కార్యాలయానికి తీసుకెళ్ళి చితకబాదారు. దాడి వీడియోలను పవన్ తండ్రికి పంపారు. పవన్ ఇవ్వాల్సిన డబ్బులను కడతానని అతని తండ్రి చెప్పడంతో బుధవారం మధ్యాహ్నం వదిలేశారన్నారు. దాడిచేసిన నిందితులపై కిడ్నాప్, హత్యాయత్నం కేసు నమోదు చేశామని, ఈ కేసులో అనిల్‌రెడ్డి,జగదీశ్‌లను అరెస్టుచేశామని డిఎస్పీ తెలిపారు. దినేశ్‌ను త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. ఈ ఘటనకు కారకులెవరైనా అందరిపై చర్యలు తీసుకుంటామని హోంమంత్రి చెప్పారు.

# నిరుపేద విద్యార్థులకు అందించే భోజనంపై ఎందుకింత నిర్లక్ష్యం?

### చాలీ చాలని గుడ్డు,సరిపోని కూరలు : రాష్ట్ర పుడ్ కమిటి సభ్యురాలు: దేవి



పాఠశాలలో భోజనాన్ని తనిఖీ చేసి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యురాలు

శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రభుత్వ పథకాల అమలు తీరు గందరగోళంగా మారింది. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్ర ఆహారసలహా సంఘం సభ్యురాలు దేవి తిరుపతి జిల్లా పర్యటనలోభాగంగా శ్రీకాళహస్తిలోని సరస్వతిబాయ్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అమలు జరుగుతున్న భోజన పథకంను పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ సరఫరా అయిన భోజనాల నాణ్యత,క్వాంటిటీలు పరిశీలించారు. ఇక్కడ విద్యార్థుల సంఖ్యకు సరిపడ్డ భోజనాలు లేకపోవటం ఆమెను ఆశ్చర్యపరచింది. దాంతో సరఫరా చేస్తున్న ఏజెన్సీపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. అంతేకాకుండా ఇక్కడ పని చేస్తున్న ప్రధానానోపాధ్యాయులపై కూడా చిర్రుబుర్రులాడారు. ఎందుకు పర్యవేక్షించటం లేదు. ఇందులో మీ ప్రమేయంఏమిటి? అని ప్రశ్నించారు.ఆమె పరిశీలనలో విద్యార్థులకు పరిపడ్డ క్రేస్ లేదు. సుమారు 25 మందికి తక్కువ పడ్డాయి. కాగా గుడ్లు 20మంది విద్యార్థులకు తక్కువ వచ్చినట్లు ఆమె గుర్తించారు.ఇలా ఎందుకు జరుగుతుందని ఆమె రికార్డులు పరిశీలించి సరఫరా దారులు తక్కువ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. దాంతో ఆమె ప్రధానోపాధ్యాయులను సంజాయిషి కోరారు.నిరుపేద విద్యార్థులకు చదువులతో పాటు చక్కటి పౌష్టికాహారం అందించుటకు మెను ఖరారు చేసి నిధులు అందిస్తుంటే ఎందుకు తక్కువ అందిస్తున్నారు. ప్రతి రోజూ ఇలాగే జరుగుతుందా? అని ప్రశ్నించారు. దీని మీద ఎందుకు నిఘా పెట్టడం లేదని ప్రధానోపాధ్యాయుల్నికమిటి సభ్యులు దేవి నిలదీసినట్లు సమాచారం.

**రేషన్‌షాపులు,గోదాములు తనికి:**

శ్రీకాళహస్తిలోని పాఠశాలను తనిఖీ చేసిన ఆమె వెంటనే రేషన్‌షాపులను తనిఖీ చేయాలని షాప్ నెంబర్ 2,14లను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా బియ్యం నాణ్యతను పరిశీలించిరు. ప్రభుత్వం నిరుపేదలకు నాణ్యమైన బియ్యం అందించుటకు సన్న బియ్యాన్ని అందిస్తున్నారా? మార్చుతున్నారా? అని పరిశీలించారు. అలాగే బస్తాలపై తారీఖులను పరిశీలించారు. కాగా శ్రీకాళహస్తి సివిల్‌సప్లై గోదాములను ఆకస్మికంగా తనికీ చేసారు. రికార్డులను పరిశీలించారు. నిరుపేదల ప్రజలకు అందించే సరకులు నాణ్యతతో పాటు సక్రంగా అందేటట్లు చర్యలు తీసుకోవాలని గోదాము డిటి వెంకటేశ్‌కు ఆదేశించారు. ఆమెతో పాటు ఎంఇఓ బాలయ్య, ప్రధానోపాధ్యాయులు బృందాశి దేవి, సమగ్ర శిక్షణా సిఎండి సురేష్,డిటి రవిచంద్ర,సిడిపిఓ శాంతి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రతానికి విస్తృత స్థాయి ఏర్పాట్లు





సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించే బ్రహ్మగుడి ఆవరణ, ప్రసాదాలను అందించుటకు సిద్ధం చేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రత నిర్వహణను బ్రహ్మగుడి ఆవరణలో నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ కార్యనిర్వహాణాధికారి డి.బాపిరెడ్డి వివరించారు. శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమాలకు మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టామని ఆయన తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున సామూహిక వ్రతాలను శ్రావణ మాసం, అలాగే దీపావళి సందర్భంగా నిర్వహిస్తారు.

## మామను హతమార్చిన అల్లుడు..స్నేహితుడు అరెస్ట్

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త



తన భార్యను కాపురానికి పంపలేదని మామను హతమార్చిన అల్లుడు, అతని స్నేహితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి నట్లు అర్బన్ సిఐ శంకరయ్య తెలిపారు. కుప్పం పట్టణంకు చెందిన లక్ష్మి, రామదాసుల కుమార్తెను పెళ్లి చేసుకున్న తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన రాజ్‌కుమార్ (27)ఈనెల 5వతేది తన స్నేహితుడు కుప్పం ఎన్టీఆర్ కాలనీకి చెందిన గోవిందరాజులు (40)తో కలసి కుప్పం పట్టణంలోని చిత్తూరు కన్నన్ లే ఔట్ వద్ద రామదాసు తలపై రాయితో కొట్టి హత్య చేశారన్నారు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్‌పిఎస్‌లోహత్యకేసు నమోదు చేశామన్నారు. నిందితులు ఇద్దర్నీ రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

## ఘనంగా ప్రెషర్స్ డే

పూతలపట్టు, ఆగస్టు 7, ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ డే గురువారం ఘనంగా జరుపుకు న్నారు. మొదటి సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థులకు వెల్కం పలుకుతూ గురువారం ప్రెసిడెంట్ అని ప్రిన్సిపల్ వి రమేష్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కొత్త సిలబస్ పైన అవగా హన, ఆటపాటలతో ఆటపాటలతో ప్రాసెస్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్య నారాయణ,గోవిందన్,శివకుమార్, సతీష్, విద్యార్థులు, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా జిఎస్టీ వసూలు

– కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త:

జిఎస్టీ వసూళ్ళను పక్కాగా చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం వాణిజ్యశాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిత్తూరు డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పన్నుదారుల నుండి జిఎస్టీ వసూలు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న పన్ను పరిధిలోకి రాని సంస్థలపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. అలాగే డిఫాల్టర్స్, బ్యాంకు అటాచ్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిల్లుల చెల్లింపులకు ముందు టాక్స్ డిడక్షన్ తప్పనిసరిగా అమలు చేసి రెవెన్యూ లోటును నివారించడాలన్నారు. అన్ని ప్రొఫెషనల్ సర్వీసు సంస్థలు, విద్యా సంస్థలు, ఇంజనీరింగ్, వమెడికల్, ప్రొఫెషనల్స్ తప్పనిసరిగా జిఎస్టీ పరిధిలోకి రావాల్సిందేనన్నారు. మున్సిపల్ కమీషనర్లు వార్డుల్లో పర్యటించి పన్నులు విధించే ప్రక్రియను బలోపేతం చేయాలన్నారు. పన్నులు వసూలు, పెంపునకు సంబంధిత శాఖలు, బ్యాంకులు, స్థానిక సంస్థలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు

పెనుమూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త:

చేనేత కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ సింగ్‌కు రాష్ట్ర చేనేత కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిపి శర్మ వినతిపత్రం అందజేశారు. న్యూఢిల్లీలో జరిగిన 11వ జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో కేంద్ర టెక్స్‌టైన్స్‌శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపిపి శర్మ కేంద్ర మంత్రిని కలిసి చేనేత కార్మికులకు సంబంధించి 10 సమస్యలపై ఆయన వినతిపత్రం అందజేశారు. పెనుమూరు మండలం గొడుగుమానుపల్లిలో చేనేత కమ్యూనిటీ భవన్ నిర్మించాలని, చేనేత వస్త్రాలకు జిఎస్టీ తీసివేయాలని, చేనేత కార్మికులకు ముద్రా రుణాలు విరివిగా మంజూరు చేయాలని, ఆరోగ్య పథకం అమలు చేయాలని, ఆత్మహత్యలు, ఆకలి చావులకు బలైన చేనేత కుటుంబాలకు రూ.7 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన

చిత్తూరుహెల్త్, ఆగస్టు 7 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోందని డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ నాయకులు జ్ఞానజగదీష్‌లు పేర్కొన్నారు. చిత్తూరులోని జ్యోతిరావుపూలే విగ్రహం ఎదుట పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ప్రచారం కోసం వెళ్ళిన బీసీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ చిత్తూరు వైకాపా బీసీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా బీసీ నాయకులు మాట్లాడుతూ పులివెందులలో తమ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై అధికార తెలుగుదేశం నాయకులు బిటెక్ రవి, ఆయన అనుచరులు దాడి చేసినా పోలీసులు స్పందించడం లేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

– మేయర్ అముద ఆదేశం

చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మేయర్ అముద మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మేయర్ అముద మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గురువారం ఎంఎస్ఆర్ సర్కిల్, పలమనేరు రోడ్డు, పాత మున్సిపల్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో మేజర్ డ్రైన్లను పరిశీలించారు. ప్రధానంగా వర్షాలు కురిసినపుడు ఎగువ ప్రాంతాల నుండి ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద వున్న కల్వర్టుకు ఎక్కువగా నీరు రావడంతో నీరు రోడ్డుపైకి వస్తుందన్నారు. ఇక్కడి నీటి ప్రవాహ ఉధృతి తగ్గించడానికి చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై ఆమె అధికారులతో చర్చించారు. దీనికోసం దర్గా సర్కిల్ నుండి వచ్చే నీటిని ఎంఎస్ఆర్ సర్కిల్ వైపుకు రాకుండా మళ్ళీంచడానికి వీలుగా మరొక కల్వర్టు నిర్మించాలని, దీనికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద కల్వర్టును మరింత పెద్దది చేయడానికి వున్న సాధ్యసాధ్యాలను ఆమె అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎపిసి నాగేంద్ర, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పల్లెల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

సదుం, ఆగస్టు 7, ప్రభాతవార్త



పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం గొంగివారి పల్లి, అమ్మగారిపల్లి, నడిగడ్డ, చెరుకువారిపల్లె లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికలలో సమయంలో కూటమి నాయకులు ఇంటి ఇంటికి ఇచ్చిన బాండ్లను వివరించారు. ఈ సందర్భంగా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి బీర్ రావాలని నడిగడ్డ శివాలయంలో వైసిపి నాయకుడు పుట్ట రాజు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల వీడియోలు చూపిస్తూ చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో రాని పథకాల గురించి వివరించారు. గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు సీఎం తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి ధనుంజయ రెడ్డి, అమరావతి పుత్రాజు, స్థానిక సర్పంచ్‌లు నర్మదా నారాయణ రెడ్డి, వరలక్ష్మి, ఐశ్వర్య మునిరాజా,ఎంపిటిసిలు మంగమ్మ వాసు, ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, జిల్లా రైతువిభాగం ప్రధాన కార్యదర్శి గిరిధర రెడ్డి, యాదవేంద్ర రెడ్డి, ధనశేఖర రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మండల పరిధిలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల మూల్యాంకనం పుస్తకం సమగ్రంగా ఉండాలి

ఎంఈఓ సిద్ధరామయ్య

కల్లూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త



విద్యార్థుల మూల్యాంకనం పుస్తకం సమగ్రంగా ఉండా లని ఎంఈఓలు సిద్ధరామయ్య పోకల తాతయ్య అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపీడీవో కార్యాల యంలో గురువారం మండలంలోని ఉపాధ్యాయులకు విద్యార్థుల మూలాంకనం పుస్తకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మూలాంకనం సారాంశం గురించి సమగ్రంగా వివరించి నాలుగు రకాల పద్ధతిలో నమోదు చేయవలసిన ఓఎంఆర్ షీట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ మునీర్ అహ్మద్, వేణుగోపాల్, మునీశ్వర, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణస్వీకారం

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త



కుప్పం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) నూతన పాలకవర్గం గురువారం అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేసింది. పిఎసిఎస్ ఛైర్మన్‌గా కృష్ణమూర్తి, సభ్యులుగా అన్నాదొరై, కృష్ణవేణి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యులు డా॥ బిఆర్‌సురేష్‌బాబు, టిడిపి మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌లునూతన పాలకవర్గాన్ని అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిఎసిఎస్ పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.రైతులకు సకాలం లో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. సింగిల్‌విండోను అభివృద్ధిబాటలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, నేతలు సాంబశివం, ఎవి రవి, జిఎం రాజు, కడ సభ్యుడు రామచంద్ర, ధనశేఖర్, సంతోష్, కృష్ణయ్య, సిఇఒ రాజేం ద్ర, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీతిరుపతి గంగమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతపూజ

– ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు



కుప్పం, ఆగస్టు 7ప్రభాతవార్త

కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రత పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు తెలిపారు. సాయంత్రం 7గంటలకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమం మొదలవు తుందన్నారు .భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ కమీషనర్

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు మరోమారు తనలో ఉన్న మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం ఉదయం మోహన్ అనే యువకుడు తన తల్లిని విధుల్లో వదిలి టువీలర్‌లో వెళ్తుండగా ప్రమాదవశాత్తు బస్సు కింద పడి గాయాలపాలయ్యాడు. ఇది గమనించిన కమీషనర్ శ్రీనివాసరావు వెంటనే మోహన్‌ను చికిత్సనిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించి అతనికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కమీషనర్‌ను స్థానిక ప్రజలు అభినందించారు.

## తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం సాధ్యం

కుప్పంరూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం సాధ్యమని ఎన్. కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డా॥ సుభాష్ రాజా పేర్కొ న్నారు. ప్రపంచ తల్లిపాల దినోత్సవం సందర్భంగా గరిగచీనే పల్లిలో తల్లిపాల ప్రాధాన్యతపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ బిడ్డ పుట్టగానే తల్లియొక్క ముర్రుపాలు అందించాలన్నారు. దీంతో బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మెదడు చురుకుదనం కలిగి ఉండడంతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.మహిళలకు రొమ్ము కేన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ముత్తుకుమార్, విష్ణుప్రియ, శివగామి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భారతి పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక




చిత్తూరురూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త: చిత్తూరునగరం, డిఎస్ఏ స్టేడియం నందు జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు జిల్లా సాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగే క్రీడా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో వివిధ క్రీడల నందు నిర్వహించిన ఎంపిక పోటీలలో దాదాపు 250మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ, ఇందులో ప్రతిభ చూపిన వారిని 15టీంలు ఏర్పాటుచేసి, జోనల్‌స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరు త్వరలో తిరుపతి శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరిగే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## సమస్యలు తీర్చి టీ తాగండి

– ప్రభుత్వానికి ఎన్జీవోల అల్టిమేటం

పుంగనూరు రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త



ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం టీ తాగుదాం రండి" కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, ఆర్జిత సెలవుల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ నియామకం కల్పించాలని కోరారు. తాలూకా సెక్రెటరీ మధుబాల, సంఘం ప్రెసిడెంట్ నాగేనాయక్ మాట్లాడుతూ, పదే పదే వాయిదా వేస్తూ ఉద్యోగులను అసంతృప్తికి గురిచేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జనసేన నాయకులు

పుంగనూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త



అమరావతి సచివాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి జనసేన పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెళ్ల మనోహర్‌ను ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళ కార్పొరేషన్ ఛైర్మన్, సభ్యులు పసుపులేటి హరిప్రసాద్‌తో కలసి మర్యాద పూర్వకంగా కలసి రాబోవు నామినేటెడ్ పదవులపై చర్చించి, నియోజక వర్గంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి చిన్నా రాయల్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బెజవాడ దినేష్, తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ పోతున సాయినాథ్, తిరుపతి సిటీ ఉపాధ్యక్షులు పార్థు, వెంకట్, భారత్ పాల్గొన్నారు.

## గంజాయి మత్తుకు బానిస కావొద్దు

సదుం, ఆగస్టు 7, ప్రభాతవార్త



గంజాయి మత్తుకు యువత బానిస కావద్దని సదుం ఎస్సై షేక్షావలి అన్నారు. గురువారం సదుం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తుపదార్థాల వినియోగం వాటి అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయ న్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు బానిస ఐతే జీవితాలు నాశనం అవుతాయని భవిష్యత్తు అంధకారంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ వెంకటనాథరెడ్డి చిత్తూరు ఈగల్ సెల్ హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు, కళాశాల అధ్యాపకులు బాల స్వామి జగదీష్, చెన్నారెడ్డి, రాజీ, వెంకట్ నారాయణ, సునీత, పద్మావతి ,శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సదుం, ఆగస్టు 7, ప్రభాతవార్త



సదుం మండల బలిజపల్లి సబ్ స్టేషన్‌లో గురువారం 5 ఎంవిఏ కెపాసిటీ కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీనిని చిత్తూరు ఎస్ సి ఇస్మాయిల్ చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్. ఈ ఇస్మాయిల్ మాట్లాడుతూ బలిజపల్లి సబ్ స్టేషన్ నందు అధిక లోడ్ నియంత్రణ కొరకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఒకటిన్నర కోటి వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీనివాసమూర్తి, ట్రాన్స్ కో డి ఈ బాబు, డి ఈ ఈ నరేంద్ర, ఏ ఈ చంద్రశేఖర్, ట్రాన్స్ కో ఏఈ హేమచంద్ర, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో డిఆర్‌డిఏ పీడీలు

చౌడేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను చిత్తూరు, విజయనగరం డిఆర్‌డిఏ పీడీలు శ్రీదేవి, శ్రీనివాస్‌లు దర్శించుకొన్నారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం వారిని సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మండపంలో వేదాశీర్వాదం, అమ్మవారి మెమొంటో పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. వెలుగు ఏపిఎం సుబ్రమణ్యం, సిసిలు సుగుణ, నాగరత్న, రమేష్, శ్రీనివాసులు, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు

పుత్తూరు రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం ఉత్సవం కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటలకు ద్రౌపదీ మాన సంరక్షణ, ద్రౌపదీ దేవికి శ్రీకృష్ణ పరమాత్మ కానుకగానూతన వస్త్రాలు సమర్పణ కార్యక్రమం, అలాగే సాయంత్రం 4 గంటలకు సైంధవ రథోత్సవం అనంతరం తవణం పల్లకి ఉత్సవం నిర్వహించారు. రాత్రి మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో హంస వాహనం, సింహ వాహనాలపై స్వామి, అమ్మవార్లు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

***న నేడు ఆలయంలో...*** ద్రౌపదీదేవి ఆలయంలో ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురు వారం ఉదయం నంది సేవ అర్జునుడు తపస్సు పాశుపతాశ్రమం గైకొనుట అర్జునుడు తపస్సుమాను అధిరోహించు అలాగే శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీకృష్ణ సమేత సర్వభూపాల వాహన ఉత్సవం మధ్యా హ్నం,సాయంత్రం ఉత్తర గో గ్రహణం కార్యక్రమం, రాత్రి రైల్వేస్టేషన్ పాట కచ్చేరి అనంతరం వరలక్ష్మీదేవి ద్రౌపదమ్మ విమాన మహోత్సవం ఉంటాయని ఆలయ కోవిల్ కార్ సాల్వాకం కిష్టప్ప తెలిపారు.

## స్వామినాథన్ సేవలు మరువలేం

– వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి జనార్ధన్

**సత్యవేడు, ఆగస్టు 7 ప్రభాతవార్త:** హరిత విప్లవ పితామహుడు శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సేవలను మరువలేమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ తెలిపారు. గురువారం సత్యవేడులో సీఐటీయూ కార్యాలయంలో స్వామినాథన్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఆహార ధాన్యాలను కొరత ఏర్పడి కరువు కాటకాలతో అల్లాడుతున్న దశలో డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ పరిశోధనలను తన మాతృదేశమైన భారతదేశానికి అవసరమని భావించి స్వదేశానికి వచ్చి పరిశోధన చేసిన ఫలితంగా వ్యవసాయ రంగంలోనూతన వంగడాలు, అధిక పంట ఉత్పత్తిలో నూతన వంగడాలను కనుగొని భారతదేశానికి సరిపడినంత ఆహారం పండించుకోవడమే కాక ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం చేరిందంటే దానికి కారణం వ్యవసాయ శాస్త్రవేత్త కృషి, పరిశోధనా ఫలితమేనని తెలిపారు. అలాంటి కృషి నేటి ప్రభుత్వాలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో యువజన సంఘం నాయకుడు మురళి పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న భరతనాట్యం

పుత్తూరు రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మ రాజుల స్వామి బ్రహ్మోత్సవాలసందర్భంగా ఆలయ ఆవరణలోఉన్న భారతం మండపంలో భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఓం శాంతి ఆధ్వర్యం లో ఈ భరతనాట్యాన్ని ఏర్పాటు చేశారు.

## కృషితో కూడిన శిక్షణ ఉంటే ఉద్యోగం దొరకడం సులభతరం

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాత వార్త



తాజాగా విడుదలైన ఎ పి పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో, తిరుపతిలోని శ్రీ శ్రీనివాస పోలీస్ అకాడమీ విద్యార్థులు ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ కాలనీలో ఉన్న ఎస్వి ఆర్ట్స్ కళాశాలలో ఉన్న కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస ఐఏఎస్ అకాడమీ బుధవారం విజయోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సంస్థలో శిక్షణ పొందిన 25 మంది విద్యార్థులు టాపర్స్ గా,అలాగే 10 మంది విద్యార్థులు సివిల్ ఎస్ ఐ ఉద్యోగాల్లో అర్హత సాధించడం గర్వకారణం అని అన్నారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని విజయోత్సవ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతి జిల్లా ప్రొబేషన్ అధికారి మోహన్ మూర్తి, విద్యార్థులకు కెరీర్ మార్గదర్శనం చేస్తూ ఉండాలని తెలిపారు.అయితే ఈ విజయానికి కేంద్రబిందువుగా నిలిచిన వ్యక్తి శ్రీ శ్రీనివాసులు సంస్థ డైరెక్టర్ ఫౌండర్ ఆయన అంకితభావంతో, నాయకత్వంతో, నిరంతర శ్రమతో విద్యార్థులను మార్గనిర్దేశనం చేయడమే కాకుండా, వారికి ఉచితంగా విలువైన పుస్తకాలను అందించడం, విజయంపై స్ఫూర్తిదాయక సందేశం ఇవ్వడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ వేణుగోపాల్,వైస్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, స్కిల్ డెవలప్మెంట్ ఇన్చార్జి కిరణ్,మార్క్ కొండయ్య ఢిల్లీ, హైదరాబాద్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

## పీ-4లో మేము సైతం...మహా ప్రస్థానం పేరుతో ఉచిత సర్వీసులు

తిరుపతి హెల్త్, ఆగష్టు 7 ప్రభాతవార్త :

సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం సహకారంతో ఎలైట్ చారిటబుల్ ట్రస్ట్, బాలాజీ అంబులెన్స్ సర్వీస్ సొసైటీ ద్వారా పీ4 విధానం అమలు చేయడానికి సిద్ధమయ్యారు. స్విమ్స్ ఆవరణంలో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పేదల సహాయార్థం పెట్రోలు, డ్రైవర్ బత్తా మాత్రమే మహా ప్రస్థానం బాధితులు భరించే విధంగా సర్వీసును పూర్తి ఉచితంగా అందించనున్నట్లు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం మీడియాకు వివరించి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి నుంచి 17 అంబులెన్స్‌తో వారికి వచ్చిన చిరు సంపాదనతో పేదలకి తోడ్పాటు అందించడానికి 17 మంది ఓనర్లు, 17 మంది డ్రైవర్లు ముందు రావడం అభినందనీయమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొర్లగుంట పెరుమాళ్ మధు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ సురేష్ (సూరి) తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర ఎక్స్ యు వి 3 ఎక్స్ ఓఆర్వి ఎక్స్ కారు లాంచింగ్

తిరుపతి విద్య ఆగస్టు 7 ప్రభాతవార్త



తిరుచానూరు రోడ్డు దగ్గర ఉన్న బాలాజీ యేజెన్సి అండ్ ఇండస్ట్రీస్ లో గురువారం మహేంద్ర ఎక్స్ యు వి త్రీ ఎక్స్ ఓ ఆర్ వి ఎక్స్ కారు ను మహేంద్ర షోరూం సీఈవో కిరణ్ మై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహేంద్ర కంపెనీ లో ఎన్నో మోడల్స్ లో ఎక్స్ యు వి త్రీ ఎక్స్ ఓ ఆర్ వి ఎక్స్ డిజైన్ చేస్తూ ప్రజలకు అందిస్తుందన్నారు.మహేంద్ర కంపెనీ ట్రాక్టర్లు, కాకుండా కొత్త కొత్తగా ఎక్స్ యు వి త్రీ ఎక్స్ ఓ ఆర్ వి ఎక్స్ వాహనాలను తయారు చేసి ప్రజలకు అందిస్తున్నారన్నా రు. అనంతరం కంపెనీ ఏ ఎస్ డి ప్రసాద్,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శివశంకర్ మాట్లాడుతూ ఎక్స్ యు వి త్రీ ఎక్స్ ఓ ఆర్ వి ఎక్స్ ప్రారంభం ధర 8.94 లక్షలు నుండి ఉంటుందన్నారు. వెహికల్ ఫీచర్స్ ఈ సిరీస్ కొత్త బాడీ కలర్ గ్రిల్ బ్లాక్ అల్లాయ్ వీల్స్, అధిక వేడి ఎంతలా నుండి మరిన్ని ఫీచర్లు కలిగి ఉంది. 1.2 లీటర్ల టర్బో పెట్రోల్, 1.5 డీజిల్ ఇంజన్లు ఉన్నాయని, ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ పూర్తిగా డిజిటల్ గా ఉండి అనుకూలకరించదగిన స్క్రీన్లతో ఉంటుందని అన్నారు ప్రొజెక్టర్ హ్యాండ్లాంప్లు , 17 అంగుళాల అల్లెన్లు 360డిగ్రీ కెమెరా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షో రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిలకవాహనంపై దేవేరితో నీలకంఠుని దివ్యదర్శనం

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహి స్తున్న ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో జరుగు తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి చిలుక వాహ నంపై స్వామి అమ్మవార్ల దివ్యదర్శనం అందించారు. ఇక్కడి బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు కదలి వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకోవటం ఆనవాయితి. ఈ నేప ధ్యంలో స్వామి అమ్మవార్లను ఆలయ అర్చకులు జనార్ధనశర్మ, గిరిధర్‌శర్మలు చక్కగా అలంకరించారు. చిలుక వాహనంపై స్వామి అమ్మవార్లను ప్రతిష్టించి హారతులిచ్చి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు.ఆలయ ఇన్‌చార్జి లక్ష్మయ్య,సహాయకులు రవి, దుర్గాప్రసాద్‌లు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా ఊరందూరులోని నాలుగుమాడావీధుల్లో సాగింది.

## చేనేతకు చేయూత: పవర్‌లూమ్స్‌కు ఉచిత విద్యుత్:



శ్రీకాళహస్తిలో చేనేత దినోత్సవం

శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో చేనేతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించారు. శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం, బిజెపిలు సంయుక్తంగా భాస్కరపేటలో కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌ల సారధ్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ చల్లా గోవిందు కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి,ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి శాసనసభ్యుని చిత్రపటాలకు పాలాభిషేకాలు జరిపారు.ఎన్నికల సందర్బంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీమేరకు 200 యూనిట్లు ఇస్తున్న ఉచిత కరెంటును మరమగ్గాలకు 500యూనిట్లు అందిస్తున్న ఘనత కూటమికే దక్కిందన్నారు. అలాగే చేనేత కార్మికులకు ప్రతి సంవత్సరంత్రిఫ్ట్ నిధులు రూ.5కోట్లు కేటాయించినట్లు తెలిపారు.చేనేత కార్మికులకు రూ.110కోట్లు రుణమాఫి చేయటం జరిగిందని, నేతన్నలకు 90శాతంతో సబ్సిడీ సోలార్, ఇస్తున్నటువంటి ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ సందర్బంగా సీనియర్ చేనేత నేతను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో కోలా ఆనంద్,విజయకుమార్‌తో పాటు కాసరం రమేష్, గరికపాటి రమేష్‌బాబు, కన్నా వెంకటేశ్వర్లు, నున్నా వీరయ్య,కోరా రమేష్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు వరం: సిఎం సబ్సిడీ వెసులుబాటు

షాకీర్ అలి



శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మైనారిటి ముస్లింలకు ఇచ్చిన మాట ప్రకారం హజ్ యాత్రికులకు సబ్సీడీని అందించటం అభినందనీయం అని రాష్ట్రమైనారిటి కార్యనిర్వాహక కార్యదర్శిషాకీర్ అలి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచి 2025లో 72 మంది హజ్‌యాత్రకు వెళ్ళారు.రాష్ట్రం నుంచి 72వేల మంది ఉండటంతో వారిని హైదరాబాదు నుంచి వెళ్ళారు. తిరిగి వచ్చిన వారికి రూ.72లక్షలు అందించారని వివరించారు.2026 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రం నుంచి హజ్‌యాత్రకు విజయవాడ నుంచి వెళితే వారికి ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష అందిస్తారని వివరించారు. అంతేకాక మైనారిటిల సంక్షేమానికి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, ఇమాం,మౌజన్లకు వేతనాలు,విదేశీ విద్యకుస్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్న ఘనత ఒక్క కూటమి, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకే దక్కిందని షాకిర్ అలి అన్నారు. ఆయన బాటలోనే స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఈద్‌గాహ్‌ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. షాదీ మహల్ అభివృద్ధి చేసారని వివరించారు.ఇలాంటి శాసనసభ్యుడు దొరకటం శ్రీకాళహస్తిమైనారిటి ముస్లింలకు ఓ వరమని అన్నారు.

## ద్రౌపదీ అమ్మవారికి చెన్నం పల్లి సౌభాగ్యం

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 7 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో జరుగుతున్న 155వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్బంగా గురువారం అమ్మవారికి పుట్టింటి సౌభాగ్యంగా సారెను చెన్నం పల్లి వాసులు అందించారు. ద్రౌపదమ్మ కళ్యాణం రాత్రి నిర్వహించారు.ఈ సందర్బంగా ఉభయదారులు చెన్నం పల్లి వాస్తువ్యులు తాము స్వతహాగా తయారు చేసిన పట్టు చీరలను అందించారు. కళ్యాణోత్సవం ఉభయదారులుగా గాలి వీరాస్వామి నాయుడు కుటుంబసభ్యులు బాలకృష్ణమనాయుడు ఉభయదారులుగా వ్యవహరించారు. పేట చేనేత సంఘం వారు సమర్పించిన పట్టు చీరలు, వస్త్రాలతో ముస్తాబు చేసారు. గ్రామోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో ప్రదాన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి కళ్యాణం శోభతో గురువారం ఉదయం కన్నుల పండువగా ఊరేగించారు. అమ్మవారి వధువు అలంకారం చూపరులను ఆకట్టుకుంది.గ్రామోత్సవం నాలుగుమాడావీధుల్లో మేళ తాళాలు మంగళవాయిద్యాలతో సాగింది.ఉత్సవంతో పాటు రవికుమార్,కృష్ణప్ప మొదలి, అర్జున్ బాబు, రోశయ్య,దొరకృష్ణ,త్యాగరాజు,మాధవయ్యతదితరులుహాజరు కాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది.

## తొండమానపురం ఆలయంలో పవిత్ర ప్రతిష్ట

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల సందర్బంగా గురువారం స్వామి వారికి పవిత్ర ప్రతిష్ట కార్యక్రమాలను భ క్తి శ్రద్దలతో కన్నుల పండువగా నిర్వహించారు. టిటిడికి అనుబంధంగా నిర్వహిస్తున్న తొండమాన్‌పురంలోని ఆలయంలో ప్రతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి వెళ్ళలేని శ్రీకాళహస్తి మండలంలోని ప్రజలు ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో పాల్గొంటూ సేవలలో తరిస్తున్నారు.ఈ నేపద్యంలో గురువారం ఉదయం నుంచి ఆలయంలో సంప్రదాయబద్దంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో జరిగే తప్పిదాల నివృత్తికి ఈ పవిత్రోత్సవాలను నిర్వహించటం ఆనవాయితి. ఏడాదిలో మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో గురువారం జరిగిన కార్యక్రమాల్లో ఆలయాధికారులు సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ మహేష్;సుధీర్,ప్రధానార్చకులు రమణస్వామి,కృష్ణ,గోపి,బాబు,కందాటి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాళి వాహనంపై ద్రౌపదీ అమ్మవారి దివ్యదర్శనం



శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 7 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో జరుగుతున్న 155 బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి యాళీ వాహన సేవను నిర్వహించారు. చేనేత సేవా సంఘంచే బ్రహ్మోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి ద్రౌపదీ దేవిని కన్నుల పండువగా ముస్తాబు చేసారు.మేళ తాళాలు మంగళ వాయిద్యాల మధ్య స్వామి అమ్మవార్ల ఊరే గింపును నాలుగుమాడావీధుల్లో సాగింది. ఉత్సవా లతో పాటు రవికుమార్,కృష్ణప్పమొదలి,అర్జున్‌బాబు, రోశయ్య, దొరకృష్ణ,త్యాగరాజు,మాధవయ్య తదితరులు హాజరు కాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది.

## ద్విచక్రవాహనాలు ఢీ : ఇద్దరు కోమాలోకి . . .

తొట్టంబేడు,ఆగస్టు 7 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని చియ్యవరం సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు ఆసుపత్రి పాలయ్యారని ఎస్ఐ కె.బలరాం గురువారం తెలిపారు. ఆలస్యంగా ఫిర్యాదు అందిన కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చియ్యవరం గ్రామ సమీపంలో ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని వెనుకగా వెళుతున్న వాహణం ఢీకొన్నట్లు ఫిర్యాదుఅ ందిందన్నారు.ఈ ప్రమాదంలో గాయపడ్డ ఉస్మాన్ (27) నెల్లూరు నారాయణాద్రిలో చికిత్స పొందుతుండగా మరోకరు బాలాయపల్లి మండలం పాలకండ్రిగకు చెందిన దేవరాజ్(53)వేలూరు సిఎంసిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అయితే ఇద్దరు కోమాలో ఉన్నట్లు వివరించారు.

## చక్కటి రోడ్డు: ప్రైవేటు వర్తకులకు వరం

తొట్టంబేడు,ఆగస్టు 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని కూరగాయాల మార్కెట్ వీధిలో ట్రాఫిక్ నియంత్రణ ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలో కూరగాయాల మార్కెట్ పాలసొసైటీ అలాగే వ్యాపార సంస్థలున్నాయి. ఈ నేపద్యంలో ఈ వీధిలో మున్సిపాలిటి వారు చక్కటి సిమెంటు రోడ్డును నిర్మించారు. పక్కనే కళ్యాణ మండపాలు ఉన్నాయి.జయరామారావువీధిలో ట్రాఫిక్ అధికమైనపుడు అర్జంటుగా వెళ్ళే వాహన చోదకులు ఈ మార్గం గుండా వెళతారు.అయితే ఈ మార్గంలో కళ్యాణమండపం గోడ పక్కనే ప్రైవేటు వ్యాపారుల మిక్సచర్లు వరుసగా నిలబెట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. ఎందుకో ఈ మార్గంలో పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించలేకపోతున్నారు. ప్రవేటు వ్యాపారులు ఈ రోడ్డు మా ఇష్టం అన్నట్లు వ్యవహారిస్తున్నారని వాహన చోదకులు వాపోతున్నారు.రోడ్డులో సగభాగం మిక్సచర్లు అక్రమించటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకుఇబ్బందిగా మారింది.

## దారుశిల్పులకు ప్రత్యేక శిక్షణ

తొట్టంబేడు, ఆగస్టు 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని కళాసృష్టి సారధ్యంలో దారుశిల్పులకు ఉచిత శిక్షణను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుమ్మడి దశరధాచ్చారి వివరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొత్తపేటలో గల కళాసృష్టి కార్యాలయంలో చేనేత జౌళిశాఖ వారి సహకారంతో రెండు నెలల పాటు శిక్షణ నిర్వహించుటకు అనుమతి లభించిందని వివరించారు. ఈ శిక్షణలో కేవలం కొయ్యబొమ్మల తయారి కేంద్రంలో కళాకారులే అర్హులన్నారు. అంతేకాక హస్తకళల కార్డు కలిగి ఉండాలన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన వారే అర్హులని వివరించారు.ఆసక్తి కల్గిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని దశరధాచ్చారి వివరించారు.

## చేనేతరంగాన్ని కాపాడుకుందాం

చేనేత వస్త్రాలను ధరిద్దాం



తిరుపతికార్పొరేషన్, ఆగస్టు 7ప్రభాతవార్త

స్థానికంగా తయారయ్యే చేనేత వస్త్రాలను ధరించి ఆ వ్యాపారులకు అండగా నిలుద్దామని బిజెపి నాయకులు కోరారు. చేనేత వస్త్రాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి కుదేలవుతున్న చేనేతవస్త్రాల నేతన్నలను ఆదుకుందామాన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం తిరుపతి గాంధీరోడ్డులోని గ్రామఖాదీబండార్‌ను బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, కారునాటి మురళి, రాజశేఖరరెడ్డి, మునికృష్ణయ్య, గోవిందం, వీరభద్రరావు, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు కలిసి చేనేతవస్త్రాల దుకాణాన్ని సందర్శించారు. చేనేత వస్త్రాలను కొనుగోలుచేశారు. ప్రధాని నరేంద్రమోదీ, సిఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపుతో చేనేతవస్త్రాలను ప్రోత్సహిద్దామన్నారు.

## అక్రమ నిర్మాణం పై రెవిన్యూ కొరడా....



77 అక్రమ నిర్మాణాలు తొలగింపు ..

.రేణిగుంట ఆగస్టు 7 ప్రభాతవార్త

రేణిగుంట మండలం జి పాలెం పంచాయితీ పద్మానగర్ నందు కమ్యూనల్ ప్రయోజనార్థం రిజర్వ్ చేసిన భూమిలో 77 అక్రమ కట్టడాలను తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి జెసిబిల సాయంతో గురువారం తొలగించారు. స్మశానం, గుడి, మసీదు, చర్చి, పార్కు తదితర ప్రజోకపరమైన నిర్మాణాల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, ప్రజల సంక్షేమం కోసం కేటాయించిన భూముల్లో ఆక్రమణలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ జయకృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి.

... డిఎస్పి శ్రీనివాసరావు..

. రేణిగుంట ఆగస్టు 7 ప్రభాతవార్త.



ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రమరెడ్డి పాలెం గ్రామాన్ని రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఎస్సై సుధాకర్ తమ సిబ్బందితో బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామ ప్రజలకు శాంతిభద్రతల పై డీఎస్పీ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. గంజాయి, మద్యపానం తదితర మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. పోలీసులను శత్రువులుగా భావించకూడదని పోలీసులను స్నేహితులుగా గుర్తించాలన్నారు. సమస్యలు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి శాంతిభద్రతల విషయంలో సహకరించాలన్నారు. త్వరలో వినాయక చవితి వస్తుందని, వినాయక ప్రతిష్ట, నిమజ్జనం తరుణంలో గ్రామంలో గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీ మెంబర్లపై ఉందని తెలియజేశారు.

## బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్లు ఎంపిక

తిరుపతి క్రీడ, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఈ నెల 10.08.2025వ తేదీన తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కళాశాల గ్రౌండ్ ఆవరణం నందు ఉదయం 8:00 గంటలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ సెలక్షన్స్ జరగబడును. ఈ యొక్క సెలక్షన్స్‌కి వచ్చి జూనియర్ క్రీడాకారులు 02.01.2006 తరువాత జన్మించి ఉండాలి. ఈ సెలక్షన్ వచ్చు క్రీడాకారులు తమయొక్క ఆధార్ కార్డు, బ్లడ్ గ్రూప్ తప్పనిసరిగా తీసుకురావలెను. డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించవలెను. అలానే సీనియర్ ఉమెన్ 15 మందిని క్యాంపు తీయడం జరిగింది. వారికి కూడా ఫైనల్ సెలక్షన్ జరుగుతుంది కావున వారు కూడా హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట స్వామి గారు చైర్మన్ బి. జగన్నాథం నాయుడు, అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొంటారని చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ పి. బాలాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు. మరెన్ని వివరాలకు ఫోన్ నంబర్ 7013754776 సంప్రదించాలన్నారు.

## ఉపాధ్యాయుడు సస్పెండ్

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాత వార్త

తిరుపతి జిల్లా ప్రాథమిక పాఠశాల జయంపు (హరిజనవాడ) నందు పనిచేయుచున్న శ్రీ చిన్న అంకయ్య అను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ ఒక ప్రటనలో తెలిపారు. సదరు ఉపాధ్యాయుడు ప్రతి రోజు మద్యం సేవించి పాఠశాలకు వచ్చి 4వ, 5వ తరగతి చదువుతున్న విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులు అందయాని పేర్కొన్నారు.ఆ మేరకు అందిన ఫిర్యాదులపై బాలాయపల్లి మండల విద్యా విద్యాశాఖాధికారి ప్రాథమిక విదారణ నివేదికల ఆధారములుగా సదరు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేయడమేనదని పేర్కొన్నారు.

## ఎస్పీడబ్ల్యూలో ఘనంగా సౌభాగ్య వత్రం

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాత వార్త



పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాలలో వరలక్ష్మీ వ్రతం సందర్బంగా సౌభాగ్యం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమా నుద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ మాట్లాడుతూ అష్టలక్ష్మీల రూప విశిష్టతలు విద్యార్థినులు తెలుసుకోవాలన్నారు. సౌభాగ్య వ్రతం నిర్వహించడం వల్ల మానవీయ విలువలతో పాటు మహిళలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, లక్ష్మీకటాక్షం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఏఈఓ రమేష్, అధ్యాపకులు భద్రమణి, ఉమారాణి, విద్యుల్లత, కృష్ణవేణి, డిప్యూటీ వార్డన్లు, సాయి కుమారి, లక్ష్మీ, నాగపద్మ, సూపరింటెండెంట్ శాంతి, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త



పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల హోమ్ సైన్స్ విభాగం,ఐఐసీ, ఐక్యూఏసి సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో గురువారం జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుమల నారాయణమ్మ హాజరై చేనేత ఎగ్జిబిషన్ను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విదేశీ వస్త్రాలకు కాకుండా స్వదేశీ వస్త్రాలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని పిలుపు నిచ్చారు.చేనేత వస్త్రాలను ఎక్కువగా కొనడం వల్ల డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతాయని దీంతో చేనేత పరిశ్రమ వృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థినులు స్వయంగా చేనేత వృత్తిని చేపట్టి పరిశ్రమలను స్థాపించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి లక్ష్మీ, అధ్యా పకులు భద్రమణి, విద్యుల్లత,డాక్టర్ శ్రీవాణి,డాక్టర్ నాగమణి, చెంచులక్ష్మి,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని సీతారాంపేట, నాగం పల్లిలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వ హించారు. వారం రోజులుగా సాగుతున్న ఈ ఉత్సవాలను గురువారంతో ముగిసారు.రేణిగుంట సిడిపిఓ కృష్ణవేణి సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాల ఆవశ్యకతను తెలిపే విధంగా గర్భవతులు బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి ఒక తల్లి బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి వెంకటముని,పురుషోత్తం, లక్ష్మమ్మ,రేఖభారతి, సంధ్యా,లక్ష్మీ, విజయలక్ష్మీ, జయంతి,అనూష తదితరులు పాల్గొన్నారు.

## కరిమారియమ్మ 25వ వార్షికోత్సవం

శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలోని చెంబేడు ప్రాజెక్టు వద్ద వెలసిన కరిమారియమ్మ ఆలయంలో 25వ వార్షికోత్సవంను కన్నుల పండువగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్వాహకులు గురువారం వివరించారు.ఆధ్యాత్మిక నిలయంగా నిర్వహిస్తున్న కరిమారియమ్మ ఆలయంలో ఉత్సవాల సందర్బంగా భక్తులు ఎర్రటి వస్త్రాల మాలధారణ తో కొందరు మండలం మరికొందరు అర్థమండలం ధరిస్తారు. శుక్రవారం ఆలయంలో కలశ స్థాపన, అమ్మవారి మూల విరాట్టుకు అభిషేకాలతో మాతమ్మ కొలువు నిర్వహిస్తామన్నారు. శనివారం గెరిగే ఉత్సవం,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈనెల 10న ఆదివారం అంబళ్ళు,పొంగళ్ళు,అన్నదానం, అగ్నిగుండం నిర్వహిస్తారు. అలాగే సోమవారం అమ్మవారికి శాంతి అభిషేకాలు, వసంతోత్సవం మరియు కుంభం నిర్వహించబడుతుందని వివరించారు.

# తిరుపతి డివిజన్

## సి.మల్లవరం సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



టిడిపి నాయకులు మనోహార్ చౌదరి డిమాండ్

తిరుపతిరూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:

సి.మల్లవరం గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి, సర్పంచ్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆ పంచాయతీ టిడిపి అధ్యక్షుడు మనోహార్ చౌదరి డిమాండ్ చేసారు. గురువారం కాలూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సి.మల్లవరం సర్పంచ్, ఆమె భర్తపై తీవ్ర ఆరోపణలు చేసారు. పంచాయతీలో పెద్దఎత్తున పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని, భారీగా అవినీతి జరిగిందని ఆరోపించారు. పంచాయతీలో జరిగిన అవినీతిపై డిఎల్‌పివో సురేష్‌నాయుడు విచారణ జరిపారని, కానీ శాఖపరమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. విచారణ జరిగిన 6నెలలు కావస్తున్నా సర్పంచ్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. అవినీతిలో భాగంగా అప్పటి పంచాయతీ కార్యదర్శి దుష్యంత్‌రెడ్డికి మోమో జారీ చేసిన విషయాన్ని గుర్తు చేసారు. ఇంటి పన్నులు, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్, నీటి కుళాయి కనెక్షన్స్‌లలో భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపించారు. పంచాయతీ ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించడంలోను నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్, కాలేషా తదితరులు పాల్గొన్నారు. సి.మల్లవరం పంచాయతీలో జరిగిన అవినీతిలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహాయ సహకారాలు ఉన్నాయని ఆరోపించారు.

## నిజనిర్ధారణ కాకనే...మాపై అవినీతి ఆరోపణలు సరికాదు

-సి.మల్లవరం గ్రామ సర్పంచ్ మొక్కల భారతి

తిరుపతిరూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:



నిజ నిర్ధారణ కాక మునుపే తనపై అవినీతి ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని సి.మల్లవరం గ్రామ సర్పంచ్ మొక్కల భారతి అన్నారు. వివిధ రకాల సెక్షన్స్ కింద కేసులు నమోదై...జైలు కెళ్ళి వచ్చిన వ్యక్తులా తనపై ఆరోపణలు చేయడమేమిటని ప్రశ్నించారు. అవినీతి జరిగి ఉంటే చట్టం ఉంది...తన పని తాను చేసుకొంటూ వెళుతుందని, వీళ్ళు ఎవ్వరు నాపై ఆరోపణలు చేసేదానికని మండిపడ్డారు. తిరుపతిరూరల్ మండలం సి.మల్లవరం గ్రామ పంచాయతీలో ఏదో జరిగిపోయిందని, పెద్దఎత్తున అవినీతి జరిగిందని టిడిపి నాయకులు మనోహార్ చౌదరి చేస్తున్న ఆరోపణలలో నిజం లేదన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. టిడిపి నాయకుల ప్రోద్భలంతోనే పంచాయతీ రికార్డులు విచారణ నిమిత్తం తీసుకెళ్ళారే తప్ప, తాను అవినీతికి పాల్పడినట్లు రుజువు లేదన్నారు. సి.మల్లవరం సర్పంచ్‌గా బాధ్యతయుతమైన హోదాలో ఉన్నానని, ప్రజలకు జవాబుదారీతనంతో పారదర్శకంగా సేవలు అందిస్తున్నానే తప్ప ఎక్కడా అవినీతికి పాల్పడలేదు. పంచాయతీలో రూ.1.5కోట్ల రుపాయాలు అవినీతి జరిగిందని పదే పదే ఆరోపించడాన్ని ఆక్షేపించారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విమర్శించే అర్హత, స్థాయి టిడిపి నాయకులకు లేదన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధ్యాపకుల నిరసన

పుత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :



తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు గురువారం భోజన విరామ సమయంలో కాలేజీ ఎదుట నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా ప్రభుత్వ కాలేజీల గెజిటెడ్ టీచర్స్ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నరసింహులు, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సుజన, ప్రభుత్వ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటకృష్ణయ్యలు మాట్లాడుతూ తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు, బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సహాయ ఆచార్యులుగా నామాంతరం, ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు వంటి న్యాయపరమైన కోర్కెలను పరిష్కరించాలన్నారు. ప్రభుతం చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజారోగ్యానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే భానుప్రకాశ్

విజయపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త :



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని గ్రామస్తుల కోరిక మేరకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధమైన నీటిని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తెలిపారు. గురువారం మండలంలోని మల్లారెడ్డికండ్రిగ గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 1,50,000 వేలు వెచ్చించి నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన నిధులు విడుదల చేయిస్తున్నానని తెలిపారు. ఇంకా ఈ గ్రామానికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామన్నారు. అనంతరం ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతిపత్రం స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దారు కిరణ్, టిడిపి మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మణి రాజు, స్థానిక నాయకులు దశరథరాజు, స్వామినాథన్, సమరసింహారెడ్డి, ప్రకాష్ యాదవ్, కాశిరెడ్డి, నాథముని, నాగరాజా, శేఖర్ శెట్టి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కాలేజీలో స్వామినాథన్ జయంతి వేడుకలు

పుత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :



వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ఆహార లోటు దేశం నుంచి అధిక ఆహార ఉత్పత్తి దేశంగా భారతదేశం మారడానికి కృషి చేసిన మహనాయుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్ అని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి కొనియాడారు. స్వామినాథన్ జయంతి వేడుకలను గురువారం కాలేజీలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఆహార కొరత ఎక్కువగా వుండేదని, ఆ నేపథ్యంలో హరిత విప్లవం ద్వారా స్వామినాథన్ వరి, గోధుమ లాంటి పంటల్లో అధిక ఉత్పత్తి సాధించారని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, పర్యావర పరిరక్షణ, సుస్థిర వ్యవసాయాభివృద్ధి తదితర లక్ష్యాలతో రైతు హితమే ధ్యేయంగా స్వామినాథన్ కృషి చేశారన్నారు. మరణానంతరం ఈయనకు భారత ప్రభుత్వం భారతరత్న ప్రదానం చేసిందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జై.కోటేశ్వరరావు, ఐక్యుఎసి సమన్వయకర్త డాక్టర్ పి.సుజన, అధ్యాపకులు టి.నరసింహులు, జయప్రద తదితర విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషేకమహోత్సవం

తిరుపతి రవాణ, ఆగస్ట్ 7 ప్రభాతవార్త



ఆంధ్రభోజుడు విజయనగరసామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల 516వ పట్టాభిషేక మహోత్సవం గురువారం తిరుపతిలో ఘనంగా జరుపుకున్నారు. తిరుపతిలోని తిరుమలబైపాస్‌రోడ్డు ప్రకాశంపార్కులో ఉన్న కృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలతో అలంకరించారు. కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కరుణానిధి,డాక్టర్ జిఎన్ ప్రసాద్ ,రెడ్డిశేఖర్, సరితా నాగరాజు, అజయ్,ప్రసన్న, సుధాకర్‌చౌదరి తదితరులు పాల్గొని కృష్ణదేవరాయల సాహితీ సమరాంగణం గురించి కొనియాడారు. ఎన్నో చెరువులు కాలువలు తవ్వించారని, దక్షిణభారత దేశంను జనరంజకంగా పాలించారని తెలిపారు.

## వ్యాధి నిరోధక టీకా "ముర్రుపాలు"

ముగిసిన తల్లి పాల వారోత్సవాలు

ఎస్వీఎంసి కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ఓడి డాక్టర్ సునీత

చంద్రగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త:



పుట్టిన గంటలోపు బిడ్డకు అందించే ముర్రుపాలు మొదటి వ్యాధినిరోధక టీకాగా పనిచేస్తుందని ఎస్వీఎంసి కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ఓడి డాక్టర్ సునీత అన్నారు. ప్రపంచ తల్లి పాలు వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రంలో హెల్త్ ఆఫీసర్ ఐ.యుగంధర్ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రసవం అనంతరం రక్తప్రసావాన్ని నియంత్రించడంలో బిడ్డకు పట్టించే ముర్రుపాలు దోహదపడగలవన్నారు. ముర్రుపాలు పట్టించడం ద్వారా పిల్లలకు తరచూ వచ్చే ఇన్‌ఫెక్షన్లు అదుపు చేయబడతాయన్నారు. మూఢనమ్మకాలతో ముర్రుపాలు పట్టించడం మానుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యుగంధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకళ, డాక్టర్ దయాకర్, డాక్టర్ హేమచంద్ర, డాక్టర్ హేమలత, డాక్టర్ శశికళ, డాక్టర్ శ్రీదర్, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ సౌమ్య ప్రియ, డాక్టర్ రేవతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ టాటాబాయి, సూపర్‌వైజర్లు ప్రమీల, నారాయణరాజు, తులసీరామ్, ఏఎన్ఎంలు సుబ్బలక్ష్మి, గిరిజ, శశిరేఖ. పిజిలు, టాటా ట్రస్ట్ జె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ఆదిశంకరలో స్టార్టప్, ఇన్నోవేషన్ ప్రోగ్రామ్



గూడూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : పట్టణంలోని ఆదిశంకర డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో అటల్ కమ్యూనిటి ఇన్నోవేషన్ సెంటర్, ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో స్టార్టప్ దయలాగ్ భవిష్యత్తును నిర్మించే సంభాషణలు అనే రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్‌గా శకుంతల కాసరగడ్డ (ఫౌండర్ సీఈఓ, ఫౌండర్స్ లాబ్ హైదరాబాద్) ఇంటరాక్టివ్ కార్యకలాపాలు, నెట్‌వర్కింగ్ సెషన్లు జరపగ, ఇందులో పాల్గొన్న వారికి ప్రేరణాత్మక అనుభవాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. వంకి పెంచలయ్య, డా. యమ్. రాజయ్య, డా. కె ధనుంజయ, డా. టి.వేణు మాధవ్, ప్రో. జి. ప్రణయ్ కుమార్, డా. జె.యోగా నరసింహులు నాయుడు, జె రామయ్య (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), హెడ్ అఫ్ డిపార్ట్మెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో విద్యాబోధన టీవీల పంపిణీ



బాలాయపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త : అంగన్వాడి కేంద్రాలలో చదివే చిన్నారులలో సృజనాత్మక పెంచేందుకు, డిజిటల్ పద్ధతిలో బోధించేందుకు అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం టీవీలను పంపిణీ చేసింది. ఇందులో భాగంగా బాలాయపల్లి మండలంలోని 8 అంగన్వాడి కేంద్రాలకు టీవీలను వాహనాలలో అందజేశారు. 10 నుంచి 15 మంది చిన్నారులు ఉన్న ఎస్టీ సాక్ష్యం అంగన్వాడీ కేంద్రాలను ఎంపిక చేసి తొలి ప్రాధాన్యతగా టీవీలను అందజేశారు వెంకటగిరి సెక్టార్ పరిధిలో 51 స్మార్ట్ టీవీలు వచ్చినట్లు, ఇందులో డక్కిలికి 27, వెంకటగిరికి 16, బాలాయపల్లికి 8 టివిలు పంపిణి చేసినట్లు సిడిపిఓ శంషాబాద్ బేగం తెలిపారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపును రద్దు చేయాలి



గూడూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : ప్రజల పై భారాలు మోపే స్మార్ట్ మీటర్ల బిగింపును రద్దు చేయాలని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్, హైస్కూల్ రోడ్డు బనికి సాహెబ్ పేట, తదితర ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డును మూడు ముక్కలుగా చేసి ట్రాన్స్కో, జెన్కో, డిస్కం పేరిట విభజించారని, ఇప్పుడు మళ్లీ విద్యుత్ సంస్థలను మొత్తం కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టి.రామిరెడ్డి, అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, పామంజి మణి, మధు, బి.చంద్రయ్య. సుబ్బయ్య, సిరాజ్, సీపీఐ నాయకులు శశి కుమార్, సి.వి.ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తవ్వకాలు అరికట్టకపోతే ఆందోళన చేస్తాం : కిలివేటి

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, గ్రావెల్ అక్రమ తవ్వకాలను అరికట్టకపోతే ఆందోళన చేపడతామని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిలివేటి సంజీవయ్య చెప్పారు. గురువారం ఆర్డీఓ కార్యాలయంలో వైసీపీ నేతలతో కలిసి ఆర్డీఓ కిరణ్మయిని ఆయన కలిశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్, ఇసుక దందాల గురించి వివరించారు. పదిరోజుల్లో అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడతామని సంజీవయ్య చెప్పారు. ఇసుక, గ్రావెల్ పక్క రాష్ట్రాలకు, అనుమతులు లేకుండానే లేఅవుట్లకు పట్టపగలే సరఫరా అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఒకవేళ ఇసుక, మట్టి తరలిస్తున్నారని రెవెన్యూ, పోలీసు అధికా రులకు సమాచారం అందించినా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని సంజీవయ్య అన్నారు. నాయుడుపేట తహశీల్దార్ అనుచితంగా వ్యవహరిస్తు న్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నేతలు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, జెట్టి వేణు యాదవ్, చిలకా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## అవస్థలు పడుతున్న రైతులు!

నాయుడుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త : చిట్టమూరు మండలంలోని మల్లాం, యల్లసిరి, యాకసిరి, అలేటిపాడు, తాడిమేడు, ఆరూరు, రాఘవారిపాళెం తదితర గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు జాడ కానరాక పోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో రైతులకు వ్యవసాయసాగులో తీసుకోవాల్సి న మెళుకువలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్న ధృడ సంకల్పంతో పనిచేస్తుంటే, చిట్టమూరు మండలంలో వ్యవసాయశాఖ అధికారుల పనితీరు అందుకు భిన్నంగా ఉంది. మండలంలో గతంలో కన్నా ఈఏడాది రైతులు ఎడగారు సాగును అత్యధికంగా సాగు చేపట్టారు. అంతేకాకుండ రైతు భరోసా కేంద్రాల్లో పచ్చరొట్టి ఎరువులు కూడ అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

## మాధవ్ పర్యటనను విజయవంతం చేద్దాం

పెళ్లకూరు,ఆగస్టు 7 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తిరుపతి జిల్లాలో పార్యాటిస్తున్న సందర్భంగా మండలంలోని బూత్ కమిటీ సభ్యులు శక్తి కేంద్రాల కమిటీలు మండల ఇన్చార్జులు కార్యకర్తలు తాల్వాయిపాడు బిజెపి మండల పార్టీ కార్యాలయం నందు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దుల నరేందర్‌రెడ్డి సారథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగే సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా డిస్టిక్ ప్రెసిడెంట్ ఆరని కిషన్ రెడ్డి పాల్గొనడం జరుగుతుందని బిజెపి మండలాధ్యక్షులు కలిసేటి నరసింహులు తెలియజేశారు

## సూళ్లూరుపేటలో జాతీయ చేనేత దినోత్సవం

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం రాయితీలతో కూడిన సౌకర్యాలు కల్పించాలని దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు ఎంఎం శ్రీనివాసులు కోరారు.ఈ కార్యక్రమంలో పముజుల విజయలక్ష్మి, బుద్ది విజయలక్ష్మి, పిచ్చుక సూరిబాబు, బండారు ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

## ఎస్‌కేఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం



గూడూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సాంప్రదాయ వస్త్రధారణ చేనేత వస్త్రాల ప్రాముఖ్యం అనే అంశంపై ఒక ప్రాయోజిత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివప్రసాద్ మాట్లాడుతూ చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన మద్దతును అందిస్తుందని, మహిళా సాధికారతకు దోహదపడుతుందని. అవగాహన పెంచడానికి జరుపుకుంటారని తెలియజేస్తూ సంప్రదాయ వస్త్రధారణలో కళాశాలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహకురాలు ఎన్‌సిసి కోఆర్డినేటర్ మైమూన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. నారాయణ రాజు, అధ్యాపకులు డాక్టర్ శైలజ, డాక్టర్ గోవిందు సురేంద్ర, డాక్టర్ కోటేశ్వరరావు, శ్రీధర శర్మ , డాక్టర్ బి. పీర్ కుమార్, రవి రాజు, తదితరులు మాట్లాడుతూ చేనేత వస్త్రాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సాంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన విద్యార్థులకు అధ్యాపకులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. అధ్యాపకులు కిరణ్మయి, భీమవరపు లక్ష్మి, కృపా కరుణ వాణి, డాక్టర్ విజయ మహేష్, హిమ బిందు, శ్రీలత, మీనాక్షి, సుందరమ్మ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ సభ్యత్వానికి ముమ్మర ప్రచారం



కోట, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలో యూటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముమ్మరంగా ప్రచారం జరుగుతుందని యుటిఎఫ్ అధ్యక్షుడు ముప్పల మనోహర్ చెప్పారు. గురువారం చిట్టేడు, కేశవరం, మద్దాలి, చెందోడు, కొత్తపాలెం తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ప్రచారం జోరుగా నిర్వహి ంచారు. కోట మండలంలో 200 మంది ఉపాధ్యాయులను యుటిఎఫ్‌లో చేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రావు, కోటేశ్వరరావు, సీనియర్ నాయకుడు సుమేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సర్టిఫికెట్ ప్రధానం చేసిన ఎమ్మార్వో



పెళ్లకూరు,ఆగస్టు 7 ప్రభాతవార్త: చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ పెళ్లకూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత బ్యూటీషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది నిరుద్యోగ మహిళలకు పెళ్లకూరు మండల ఎమ్మార్వో హరికృష్ణ గారి చేతుల మీదుగా ట్రస్ట్ ఆవరణలో సర్టిఫికెట్లు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ట్రస్ట్ సీఈఓ సీతారామ నాయుడు మాట్లాడుతూ మహిళా సాధికారత, స్వయం ఉపాధి లక్ష్యం గ్రామీణ మహిళలు మరియు నిరుద్యోగ మహిళలకు నైపుణ్య శిక్షణ ఇప్పించి వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సీఈఓ సీతారామనాయుడు కృష్ణ గల్లా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కోట, ఆగస్టు 7 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా నేటి వరకు ఉపాధ్యాయ, ఉద్యోగులకు చెల్లించాల్సి న బకాయిలు ఏమీ చెల్లించలేదని యుటిఎఫ్ సీనియర్ నాయకులు జనార్ధనం, సుమేష్ అన్నారు. వారు గురువారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగులు ఓట్లు వేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం పిఆర్సి, ఐఆర్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఉపాధ్యాయ సంఘాలు రోడ్లపైకి రాకముందే ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలన్నారు.

## వైకాపా నేత మృతి!

వాకాడు, ఆగస్టు 7 ప్రభాతవార్త : వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామ చెందిన వైకాపా సీనియర్ నేత శరత్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. గత 10గా వైఎస్ఆర్సిపి పార్టీలో క్రియాశీలక రాజకీయాల్లో దుగ్గరాజుపట్నం పంచాయతీ పరిధిలో పని చేశారు, గూడూరు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు ఆ కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర బీజేపీ సభను విజయవంతం చేయాలి



గూడూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తిరుపతిలో నిర్వహించనున్న సారథ్యం సభను విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గూడూరు అర్బన్ మండలం బిజెపి కార్యాలయంలో అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు కె.దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన తిరుపతిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించే సారథ్యం భారీ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, జిల్లా బిజెపి మహిళా నాయకురాలు ఎం బిందు రెడ్డి, ఉపాధ్యక్షులు బల్లి ప్రభాకర్, గుమ్మడి శ్రీనివాసులు, ఐ సురేష్, ధనంజయ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎం రవీంద్ర, బాలకృష్ణ గౌడ్, కోశాధికారి సిహెచ్ నిరంజన్, యువ మోర్చా నాయకులు శివకుమార్, విస్తారక్ కాంతిరెడ్డి సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గూండాలతో దాడులు

### - రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి ఎస్‌విఎస్ రెడ్డి

కోట, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఈ నెల 12న జరగనున్న పులివెందుల జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో ఉన్న శాసన మండలి సభ్యుడు రమేష్ యాదవ్, రామలింగారెడ్డిలను టిడిపి నాయకులు అత్యంత దారుణంగా దాడి చేసి గాయపరిచారని వైసీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సుబ్రహ్మణ్యంరెడ్డి అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడులకు పాల్పడిన వారిని శిక్షించాలని, అదేవిధంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష



గూడూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: పుట్టిన చంటి బిడ్డలకు గంటలోపు ఇచ్చే తల్లి ముర్రు పాలు బిడ్డకు శ్రేష్టంగాను, వ్యాధి నిరోధక శక్తి టీకాగా ఉంటుందని తిరుపతి జిల్లా పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గురువారం గూడూరు మండలం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలు చెన్నూరు సెక్టార్ చెన్నూరు సీత వీధిలో ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులు బాలింతలు చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారం ఎంతో ఆరోగ్య ప్రధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు మల్లి, శ్యామల,ఐసిడిఎస్ సూపర్వైజర్ శివ జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## గూడూరులో మత్తు పదార్థాలు కలకలం!

గూడూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: స్థానిక ఆసుపత్రి రోడ్డులోని ఓ మందుల దుకాణంలో గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో బుధవారం రాత్రి పోలీసులు ఆ దుకాణంపై దాడులు నిర్వహించి, ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన చోటుచేసుకుంది. విచారణ చేపడుతున్నామని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు చెబుతున్నారు. ఈ సంఘటన వెలుగు చూడడంతో పట్టణంలో గురువారం కలంకలంగా మారింది.

## రాజశేఖర్‌కు ఘన నివాళి



కోట, ఆగస్టు 7 ప్రభాతవార్త : కేంద్ర మాజీమంత్రి టిటిడి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, పనబాక కృష్ణయ్య దంపతులు పనబాక రాజశేఖర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా నాయకులు, అధికారులు హాజరై రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ కన్వీనర్ నరసింహ యాదవ్, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మనపాటి రవీంద్రబాబు, జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి,దువ్వూరు రమణారెడ్డి, దువ్వూరు మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం చైర్ పర్సన్‌గా అర్చన



చిల్లకూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం చైర్ పర్సన్‌గా కందల అర్చన నియమితులైయ్యారు. గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్, ప్రముఖ పారిశ్రామి కవేత్తలు కొండేపాటి గంగా ప్రసాద్, తానంకి నానాజీల సహకారంతో కలవకొండ గ్రామంలో కొండపై వెలసి ఉన్నశ్రీ లక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా కందల అర్చన, కమిటీ సభ్యులుగా కొండాపురం ముత్యాలమ్మ, చింతపూడి చలపతి, బూదూరు ఆది శేషమ్మ, దొంతు వెంకటసుబ్బయ్య, ముడి చెంగల్ రాయుడు, కొండేటి వెంకటేశ్వర్లు, పెరంబుదూరు వాసవి, కడింపాటి రాజమ్మలు నియమితులయ్యారు.

## ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే భానుప్రకాశ్



పుత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలోని మూలకోన అటవీ ప్రాంతంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పర్యాటకాన్ని పెంచే ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తెలిపారు. గురువారం మూలకోనకు వెళ్లే మార్గంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కొందరు సందర్శకుల వల్ల మూల కోన అటవీ ప్రాంతంలో పర్యావరణం దెబ్బతింటోందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అటవీ శాఖాధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. మూలకోనకు వచ్చే పర్యాటకుల్లో కొందరు మద్యం తాగి బాటిళ్లు పారేయడం, ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు వెదజల్లడం, వంటలు చేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందని, అలాంటి కార్యక్రమాలను అరికట్టడం కోసం చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇకపై అడవిలో వంటలు చేయడం, మద్యం సేవించడం వంటివి జరగకుండా అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. మూలకోనకు వెళ్లేందుకు అటవీ శాఖ నిబంధనల మేరకు ప్రవేశ రుసుము విధించామన్నారు. ఇకపై పర్యావరణాన్ని కాపాడుతూ మూలకోన ప్రాంతాన్ని సందర్శించి, ఆనందించే వారికి మాత్రమే ప్రవేశం కలిగించేలా అటవీ శాఖాధికారులు గట్టి చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంజి మాధవయ్య, అటవీ శాఖ రేంజ్ అధికారి మాధవి, తడుకు సింగిల్ విండో ఛైర్మన్ కరుణ యాదవ్, తెలుగుదేశం పార్టీ రూరల్ విభాగం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అరవబాలాజీ,హేమంత్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ప్రారంభం





తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త : కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ 70వ బ్రాంచ్‌ను స్థానిక అన్నమయ్య కూడలి సమీపంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక ధర్మ ప్రచారకర్త శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి,టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విచ్చేశారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలో శ్రీవారి చెంత షోరూం ప్రారంభించడం అభినందనీయమన్నారు. చేనేత కళాకారులచే నాణ్యమైన చీరలు అతి తక్కువ ధరలకు అందించడం వారి ప్రత్యేకం అన్నారు. అనంతరం కాంచీపురం వర మహాలక్ష్మి సిల్క్స్ డైరెక్టర్ రాజేష్ అన్నం మాట్లాడుతూ తమ సంస్థ యొక్క 70వ షోరూంను తిరుపతిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ వద్ద స్వచ్ఛమైన కంచి పట్టు చీరలు, హ్యాండ్లూమ్, బనారస్, పటోలా,కోట,పైతాని, కుప్పడం,ప్రీమియం ఎత్నిక్ అన్ని రకాల చీరలు అత్యంత తక్కువ ధరలకు లభిస్తాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడులో వివిధ బ్రాండ్స్ రూపంలో కార్యకలాపాలు నిర్వర్తిస్తుండగా ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ 8వ షోరూం అని తెలిపారు. కాంచీపురంలో అతి పెద్ద షోరూం కలిగి ఉండటంతో పాటు, సొంత మగ్గాలు,చేనేత కార్మికులు ఉండడంతో మార్కెట్లో మరెవరూ ఇవ్వలేని క్వాలిటీ,ధర తమ బ్రాండ్ ఇవ్వగలుగుతుంది అని తెలిపారు. ఇటీవలే సాయి సిల్క్స్ (కళామందిర్) లిమిటెడ్ ఐ.పి.ఓ ద్వారా స్టాక్ మార్కెట్ లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే అన్నారు.ఈ కార్యక్రమంలో షోరూం ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెరటికోళ్ల పెంపకం లాభదాయకం



కుప్పంరూరల్ /శాంతిపురం /రామకుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త : పెరటి కోళ్ల పెంపకం మహిళలకు ఎంతో లాభ దాయకమని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, పేర్కొన్నారు. గురువారం వెలుగు శాఖ ద్వారా మహిళలకు పెరటి కోళ్ల యూనిట్లను పంపిణీ చేశారు. 11పెరటి కోళ్లు రూ31000లకే అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఏపిఎంలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, నేతలు సాంబశివం, సంజీవి, దామోదర్,విభూషణ్,మణి, లీలా వెంకటేష్, ఎల్. జయరాంరెడ్డి, రాజారెడ్డి, ఆంజనేయరెడ్డి, సింగిరి శ్రీనివాసులు, నారాయణ, రవిరెడ్డి, వెంకట రమణ, మంజునాథ్‌రెడ్డి,హరి, సుధాకర్,మోహన్, గోపి,భాగ్యలక్ష్మి, జ్యోతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

## మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ తనిఖీలు



రేణిగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జి.దేవి రేణిగుంట మండలం విప్పమాను పట్టెడ అంగన్వాడి కేంద్రం, ఎంపీపీ పాఠశాల, వెదళ్ళచెరువు ఎంపీపీ పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విప్పమాను పట్టెడ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో మమేకమై సమస్యలను తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి ఏర్పాటుచేసిన ఏసి, ఇన్వర్టరు, పాఠశాల ప్రాంగణంలో కట్టించిన స్టేజీలని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని స్టాక్ రూము, స్టాక్ నాణ్యత తనిఖీ చేశారు. గోడలపై ముద్రించిన ఆరోగ్య సంబంధిత బొమ్మలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడినుండి నేరుగా వెదళ్లచెరువు ఎంపీపీ పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆమె ఏర్పేడు మండలానికి బయలుదేరారు. ఆమెతో పాటు ఏపీసి గౌరీ శంకర్ రావు, డి.ఎం.బాలకృష్ణ రావు, డీఎస్ఓ శేషాచలం రాజు, సివిల్ సప్లైస్ డిప్యూటీ డిప్యూటీ తహసిల్దార్ గంగయ్య తనిఖీల్లో ఉండగా హెల్త్ సూపర్వైజర్ కామరాజు, డి.సి.డి.ఓ కృష్ణవేణి లు పాల్గొన్నారు.

## మంటల్లో కంటైనర్ క్యాబిన్ ఆహుతి



రేణిగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త: రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిగుంట క్రాస్ వద్ద జాతీయ రహదారి పై ఓ కంటైనర్ లారీ గురువారం తెల్లవారుజామున బోల్తా పడి క్యాబిన్ అగ్నికి ఆహుతి అయింది. శ్రీ సిటీ నుండి బెంగళూరుకు చాక్లెట్ల లోడుతో వెళ్తున్న కంటైనర్ ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్లో మంటలు అంటుకున్నాయి. క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్ తదితరులు తప్పించు కున్నారు. విపరీతంగా మంటలు వ్యాపించి లారీ క్యాబిన్ పూర్తిగా దగ్ధమైంది. కంటైనర్ లోపల ఉన్న చాక్లెట్ సంబంధిత పదార్థాలు కొంత భాగం కాలిపోయాయి. వెంటనే పోలీసులు సంఘటన స్థలం చేరుకొని అగ్నిమాపక యంత్రంతో మంటలను అదుపు చేశారు.

## అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు



తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ ఆదేశించారు.బుధ వారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖా ధికారి ఛాంబర్‌లో జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యన కేంద్రాల సమన్వయ కర్తలతో సమావేశమై అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియలో అవినీతి, అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసూలు చేయాలని అధికారులు అందించిన మార్గదర్శకాలను పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు.రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ సొసైటీ సమన్వయకర్త నరసింహారావు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గురుస్వామి రెడ్డి, జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు అడ్డుకట్ట : కలెక్టర్

చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాలు అత్యంత ప్రమాదకరమైనవని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో గురువారం జిల్లా బాలల పరిరక్షణ సమితి, మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ, ప్రపంచ తల్లి పోషణ వారోత్సవాలు, పిసి అండ్ పిఎన్‌డిటి చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు, కౌమార దశలో గర్భధారణలు, బాల్య లైంగిక వేధింపులు, బాల్య అక్రమ రవాణా, మత్తు పదర్థాల దుర్వినియోగం, బాల కార్మికుల ప్రభావిత ప్రాంతాలను గుర్తించడానికి సర్వేలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్‌రాజు, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, బాలల సంరక్షణ అధికారి సుబ్రమణ్యం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక ఉత్సవానికి విచ్చేయండి

### -టిటిడి ఛైర్మన్ నాయుడుకు తిరుత్తణి ఆలయ అధికారుల ఆహ్వానం



తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి: తమిళనాడు తిరుత్తణిలో వెలసిన ప్రసిద్ధ శైవక్షేత్రం అరుల్‌మిగు శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో ఈనెల 16వతేదీ ఆడికృత్తిక మహోత్సవం జరుగుతుంది. ఈ విశేషమైన ఉత్సవానికి ఆలయానికి రావాలని కోరుతూ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడును తమిళనాడు దేవాదాయశాఖ సంయుక్త కమిషనర్ రమణి, ఆలయ అర్చకులు ఆహ్వానించారు. గురువారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో తిరుత్తణి ఆలయ ప్రధాన అర్చకుడు సుధాకర్ గురుకుల్, ఆలయ సిబ్బంది వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆడికృత్తిక ఆహ్వానపత్రికను అందజేశారు. 16వతేదీ శనివారం ఆలయానికి రావాలని కోరారు.